# దేవుడు మన ఆత్మసంబంధమైన తండ్రిగా

దేవత్వంలో దేవుడు శాశ్వతుడగు తండ్రిగాను, (సృష్టిలో) సార్వత్రికమైన తండ్రిగాను (వాగ్దాన/నిబంధనలో) ఏర్పరచబడినవారికి తండ్రిగాను ఉన్నట్టు మనం విభజించి చూచాం. ఇప్పుడు దేవుని పని ఆత్మసంబంధమైన తండ్రిగా మనం పఠింపనారంభిస్తాం.

## వేరుచేయబడు సమస్య

సార్వత్రికమైన తండ్రిగా, వారి బాంధవ్యాన్ని పాపం చెరిపేవరకు, దేవుడు నరునితో సంపూర్ణ సహవాసము కలిగియున్నాడు. ఆదాము హవ్వలను తోటలోనుండిగాని, జీవ వృక్షమునుండిగాని నిరంకుశంగా పంపివేయలేదు. అలా ఎడబాటైన స్థితి దేవుని స్వభావమునుబట్టియు, వారి పాపపు స్థితినిబట్టియే కలిగింది. దేవుడు పరిపూర్ణంగా పరిశుద్ధుడు; వారు పాపులు (అపరిశుద్ధులు) అయ్యారు. పాపం ఎప్పుడు ప్రత్యక్ష మయ్యిందో, ఎడబాటు తప్పని సరియైయ్యింది. ముందు హెచ్చరిక, తరువాత వాగ్దానం దాన్ని వెంటాడాయి (ఆది. 2:17; 3:15). ఆదికాండం 3లో మనం చదివేది – ఎడబాటు జరిగిన విధానం సర్వ జ్ఞానియు, ప్రేమామయుడగు దేవునిచేత చేయబడింది. ఈ ఎడబాటు అనుకోకుండ జరిగే నాశనం కాదు; అది పాపముయొక్క నిశ్చయమైన ఫలితమైయుంది. మనం ఎక్కజాలనంత అడ్డుగోడను పాపము కలిగిస్తుంది (యెషయా 59:1, 2). వాస్తవముగా, "పాపమునకు వచ్చు జీతము మరణము" (రోమా 6:23ఎ). మానవునిలోని పాప ప్రసన్నతపట్ల దేవుడు అనుసరించు వైఖరి యుగములలో ఈ సూత్రం ద్వారా పని చేయబడుతుంది.

దేవుడు నరుని తన స్వరూపమందు సృజించడంతో మొదటి యుగం ఆరంభ మయ్యింది. వారు పాపులయ్యేవరకు యిది అంతరాయం లేకుండ కొనసాగింది. సృష్టి ఆరంభము మానవ పతనముల మధ్యకాలం బహు సంగ్రహమైనదని మనం తలంచ నారంభిస్తాం, ఒకవేళ ఆదికాండం మొదటి మూడు అధ్యాయాలలో అది వర్ణింపబడి నందున కావచ్చు. ప్రభువు యొక్క రెండవ రాకడ ఎప్పుడు వస్తుందో మనకు ఎలా తెలియదో – అదే కారణాన్నిబట్టి వారు తోటలో ఎంతకాలమున్నారో కూడా వాస్తవంగా మనకు తెలియదు. మనకు చెప్పబడలేదు. వారు తోటలోనుండి త్రోలివేయబడిన తరువాత, వారి గమ్యాన్ని గూర్చి దేవుడు అక్కరగలవాడైయున్నాడు. ఏదియెలాగున్నా, దేవునికిని తన మానవ సృష్టికిని మధ్యగల సంబంధము వ్యత్యాసమైన రూపాన్ని దాల్చింది. ఆదాము

హవ్వలు పాపము చేయకముందు, అది నేరైనది, “సంభాషణతో కూడినది,” తక్షణమైనది. వారు పాపం చేసిన తరువాత, వ్యక్తులు బలులు అర్పించుచుతు, ఆయన నామమునుబట్టి ప్రార్థన చేసేవారు (ఆది. 4:3, 4, 26బి), మరోవిధంగా చెప్పాలంటే, పాపం వేరుచేసింది, కాని దేవుడు సంపూర్ణంగా వారిని (విసర్జించలేదు) లేకుండ చేయలేదు. మానవునికి సార్వత్రికమైన తండ్రిగానే కొనసాగుతున్నాడు, కాని వారి పాపపు స్థితివలన ఆయనతో సంపూర్ణమైన సహవాసాన్ని కొనసాగించడానికి అది చాలనట్టుంది.

## సిద్ధపాటు యొక్క పద్ధతి

వాగ్దాన/నిబంధన మార్గంలో ఏరుకొనే పద్ధతిని దేవుడు ఆరంభించాడంటే, సార్వత్రికమైన తండ్రిగా ఆయన ఉండ విరమించుకున్నాడని భావం కాదు. ఏదియెలాగున్నా, మానవ జాతి నశించిపోకుండ బ్రతికి యుండడానికి ఆయన కొనసాగించిన కార్యక్రమం సార్వత్రికమైన తండ్రి అనేదానిమీద ఆధారపడియుందని ఆయన భావించలేదు. గనుక, ఆది. 3:15లోని ఆయన ఆరంభ వాగ్దానాన్ని ఆధారం చేసికొని, నోవహుతో చేసిన వాగ్దాన/నిబంధన ద్వారా ఆయన మానవ జాతితో తన పనిని జరిగించుకున్నాడు.

> “ఇదిగో నేనే జీవాయువుగల సమస్త శరీరులను ఆకాశము క్రింద నుండకుండ నాశనము చేయుటకు భూమిమీదికి జలప్రవాహము రప్పించుచున్నాను. లోకమందున్న సమస్తమును చనిపోవును; అయితే నీతో నా నిబంధన స్థిరపరచుదును; నీవును నీతోకూడ నీ కుమారులును నీ భార్యయు నీ కోడండ్రును ఆ ఓడలో ప్రవేశింపవలెను” (ఆది. 6:17, 18).
>
> అప్పుడు నోవహు యెహోవాకు బలిపీఠము కట్టి, పవిత్ర పశువులన్నిటిలోను పవిత్ర పక్షులన్నిటిలోను కొన్ని తీసికొని ఆ పీఠముమీద దహనబలి అర్పించెను. అప్పుడు యెహోవా ఇంపయిన సువాసన నాఘ్రాణించి – “ఇక మీదట నరులనుబట్టి భూమిని మరల శపించను; ఎందుకనగా నరుల హృదయాలోచన వారి బాల్యమునుండి చెడ్డది. నే నిప్పుడు చేసిన ప్రకారముగా ఇకను సమస్త జీవులను సంహరింపను” (ఆది. 8:20, 21).
>
> మరియు దేవుడు నోవహు అతని కుమారులతో – “ఇదిగో నేను మీతోను మీ తదనంతరము మీ సంతానముతోను మీతో కూడనున్న ప్రతి జీవితోను, పక్షులేమి పశువులేమి మీతో కూడ సమస్తమైన భూజంతువులేమి ఓడలోనుండి బయటికివచ్చిన సమస్త భూజంతువులతోను నా నిబంధన స్థిరపరచుచున్నాను. నేను మీతో నా నిబంధన స్థిరపరచుదును; సమస్త శరీరులు ప్రవాహ జలములవలన ఇకను లయపరచబడరు; భూమిని నాశనము చేయుటకు ఇకను బలప్రవాహము కలుగదని పలికెను.” మరియు దేవుడు – “నాకును మీకును మీతోకూడనున్న సమస్త జీవరాసులకును మధ్య నేను తర తరములకు ఏర్పరచుచున్న నిబంధనకు గురుతు ఇదే. మేఘములో నా ధనస్సును ఉంచితిని; అది నాకును భూమికిని మధ్య నిబంధనకు గురుతుగా నుండును” (ఆది. 9:8–13).

నీటివరదయందు చేసినట్టు మానవ జాతిని ఆయన మరెన్నడు నాశనము చేయనని ఈ వాగ్దాన నిబంధన యొక్క సందేశమైయుంది. గనుక, సృష్టికి ఆయన సందేశం, మానవుల భౌతికమైన ప్రాణానికి ఉపకారం కలిగినట్టు సూచిస్తుంది. సార్వత్రికమైన దేవునివలన చేయబడిన బహు గొప్ప కృపగల తీర్మానమైయుంది. అది శుభవార్త, షరత్తులు లేనిది, "శాశ్వతమైనది." జల ప్రళయము యొక్క వినాశనపు విపత్తువలె నేను మనం మొత్తంగా భూమి నిలిచియున్నంతవరకు కొట్టుకొని పోమనే ధైర్యం నేడు మనం కలిగియున్నాం. భౌతికంగా చావక బ్రతికి యుండడమే నరులయొక్క అంతిమ బ్రతుకు కానందువలన, ప్రత్యేకింపబడినవారికి తండ్రియనే గంభీరమైన పాత్ర చారిత్రక రంగ స్థలంమీద పోషింపబడింది.

పాప భరితమైన మానవ జాతిని మరల సంపాదించుకొనే దేవుని యొక్క కరుణా హస్తము ఒక ప్రత్యేకమైన జనాంగమును ఏర్పరచుకొని వారి ద్వారా ఆయన తన బుద్ధి వివేకముల బాహుళ్యాన్ని చరిత్రలో ఎలా కనుపరచాడో మనం చూస్తాం. ఈ విధానం హెబ్రీయుడైన అబ్రాముతో మొదలైయ్యింది.[1] దేవుడు అబ్రాహాముకు తన దీవెన, గొప్ప పేరు, భూ భాగాన్ని వాగ్దానం చేశాడు. అతని ద్వారా సమస్త దేశ జనులు ఆశీర్వదింప బడతారు, లేదా తమ్మును ధన్యులుగా చేసికొంటారని కూడా ఆయన అతనికి వాగ్దానం చేశాడు. బహుముఖమైన ఈ వాగ్దానం నిబంధనచే ముద్రింపబడింది. ఈ ఉపకారము లన్నిటిని అబ్రాహాము దేవునియందలి నమ్మికతో పొందాడు, అబ్రాహాము యొక్క విశ్వాసాన్ని దేవుడు నీతిగా ఎంచాడు. అబ్రాహాము దేవునియందలి నమ్మికతో పొందాడు, అబ్రాహాము యొక్క విశ్వాసాన్ని దేవుడు నీతిగా ఎంచాడు. అబ్రాహాము యొక్క సంతానం ద్వారా చివరికి సమస్తదేశ జనులు ఆశీర్విదింపబడతారనే దేవుని సంకల్పం నొక్కి చెప్పవలసి యుంటుంది.

అబ్రాహాము యొక్క సంతతివారు లక్షలకొలది సంఖ్యలో విస్తరించిన తదనంతరం, వారికి ఒక చట్టం (ధర్మశాస్త్రం) యివ్వబడింది. సీనాయి పర్వతమునొద్ద ధర్మశాస్త్రం యివ్వబడేసరికి ఏర్పరచబడిన దేవుని ప్రజలు ఇశ్రాయేలీయులు అని పిలువబడ్డారు. అబ్రాహాము మనుమడైన యాకోబు యొక్క పేరు ఇశ్రాయేలుగా మార్చబడింది. సీనాయి యొద్ద ధర్మశాస్త్రాన్ని పొందిన అతని సంతతివారు ఇశ్రాయేలు యొక్క పండ్రెండు గోత్రములవారు, లేక ఇశ్రాయేలీయులనబడ్డారు. మోషే ద్వారా సీనాయియొద్ద యివ్వబడిన ధర్మశాస్త్రము కేవలం వారికి మాత్రమే చెందుతుంది. ప్రత్యేకింపబడినవారికి తండ్రియనే కార్యంలో యిది ముందుకు వేయబడిన మరొక అడుగైయుంది. లోకంలోని జనములతో వారేదో "ప్రత్యేకమైన" జనులనే ఉద్దేశంతో దేవుడు వారిని ఏర్పరచుకొనలేదు. కాని, వారి పితరులైన – అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులకు చేసిన వాగ్దానాలను వారి ద్వారా నెరవేర్చడానికి గాను ఆయన వారిని ఏర్పరచుకొన్నందున వారు ఏర్పరచబడిన జనులైయున్నారు (ద్వితీయో. 9:4, 5).

మరల, ఒక దానిపై మరియొకటి పడియుండే ఆయన సంకల్పం యొక్క ముఖ వైఖరి విప్పుకొనడాన్ని మనం స్థిరంగా చెప్పుతాం. ఇక్కడ ఆయన ప్రత్యేకింపబడినవారికి తండ్రియై ఉన్నట్టు మనం చూచినా, ఆయన ప్రతి ఒక్కరిని గూర్చి అక్కర కలిగినవాడై

యున్నట్టు ఆయన తన్ను తాను బయలుపరచుకొన్నాడు. ఒక జనం ద్వారా ఆయన ప్రత్యేకింపబడిన విధానాన్ని అనుసరించుతున్నప్పుడు సహితం, అందరియెడల ఆయనకున్న అక్కర మూడు ప్రధానమైన ప్రాంతాలలో ఉదహరించబడుతుంది.

*మొదటి ఏరియా ధర్మశాస్త్రానికి సంబంధించినది.* మూడు ఉదాహరణలు సరిపోతాయి. మొదటి ఏరియా చట్టబద్ధమైన నైతిక శాస్త్రంలో పడుతుంది. తమ మధ్య నివసించే అన్య దేశీయులను ఇశ్రాయేలీయులు అణచివేయకూడదు లేక అమర్యాదగా చూడ కూడదు (నిర్గమ. 22:21; 23:9; లేవీయ. 19:33). రెండవ ఉదాహరణ దాతృత్వానికి సంబంధించినది. కోత కాలంలో తీగెలమీద కొన్ని ద్రాక్షపండ్లను పేదలకొరకు పరదేశులకు విడిచిపెట్టాలి, క్రింద పడినవాటిని ఏరుకోకూడదు (అవి కూడ పేదలకు పరదేశులకే) (లేవీయ. 19:10). సమస్త జనులకొరకు దేవుడు అక్కర కలిగియున్నట్టును, ప్రతివానినుండి ఆయన భక్తితోకూడిన మర్యాదను కోరుతున్నట్టును మూడవ ఉదాహరణ చూపుతుంది.

> యెహోవా నామమును దూషించువాడు మరణశిక్ష నొందవలెను; సర్వ సమాజము రాళ్లతో అట్టివానిని చావగొట్టవలెను. పరదేశియేగాని స్వదేశియేగాని **యెహోవా నామమును** దూషించిన యెడల వానికి మరణశిక్ష విధింపవలెను.
>
> మీరు పక్షపాతము లేక తీర్పుతీర్చవలెను మీలోనున్న పరదేశికి మీరు చేసినట్లు స్వదేశికిని చేయవలెను. నేను మీ దేవుడనైన యెహోవానని వారితో చెప్పుము అనెను (లేవీ. 24:16, 22).

*చరిత్రలో ప్రజలందరిపట్ల దేవునికిగల అక్కరను సూచించు రెండవ పెద్ద విభాగాన్ని మనం చూద్దాం.* బైబిలు చదివే ప్రతివానికి యోనా కథ పరిచయమై ఉంటుంది. మనం దాన్ని చదువకముందు, యోనాను గూర్చియు అతన్ని మింగివేసిన పెద్ద చేపను గూర్చియు మనలో ఎక్కువమంది విన్నాం. క్రీ.పూ. ఎనిమిదవ శతాబ్దంలో నజరేతుకు సమీపమున నున్న ఒక గ్రామంలో అతడు నివసించేవాడు. ఆ కాలంలో రెండవ యెరోబాము ఇశ్రాయేలుకు రాజుగా ఉండేవాడు. ప్రజలు బహు దుష్టులుగా ఉన్న కారణాన అష్షూరు సామ్రాజ్యానికి రాజధాని నగరైయున్న నీనెవెకు నాశన సందేశం ప్రకటించుమని దేవుడు యోనాను పంపుతాడు. అతడు వెళ్లడానికి వెనుకాడినా, ఎట్టకేలకు అతడు దైవాజ్ఞకు శిరసావహించి, పట్టణంలో ఆ సందేశాన్ని ప్రకటించాడు. దేవుని ఉగ్రతనుండి తప్పించుకొనడానికి మారుమనస్సు పొందే షరత్తును గుప్తమైయున్న సంగతిని నీనెవెవారు గుర్తించారు. మారుమనస్సు పొంది, దేవునికి ప్రార్థించినందున వారు తప్పించబడ్డారు (విడిచి పెట్టబడ్డారు).

దేవునిచే ఏర్పరచబడిన జనానికి చెందినవారైయున్నా, ఆ జనుల యొక్క క్షేమం కొరకు దేవుడు ఏమి ఏర్పాటు చేశాడో మొదటి ఏరియా చూపుతోంది. వారు తమ యిష్టానుసారంగా తమ్మును తాము ధర్మశాస్త్రం క్రింద నిలుపుకొని, దాని కట్టడలను గైకొంటూ, దాని ఉపకారాలను పొందవచ్చు. వారు ఈ విధంగా చేయడంవలన

ఇశ్రాయేలీయుల దేవుడైన – యెహోవాయందు తమ విశ్వాసాన్ని వ్యక్తపరచుకొనుచుండ వచ్చు.

ఇశ్రాయేలీయులున్న ధర్మశాస్త్రం క్రింద ఉండకపోయినా, లేక పరదేశులుగా వారి మధ్య నివసించకపోయినా, అష్షూరీయుల దేవుని ప్రకటనయందు విశ్వాసముంచి విధేయులైన కారణాన వారు తప్పించబడ్డారు (యోనా 3:5, 10). యుగములన్నిటను భూమిమీద నివసించిన జనాభాలో అధిక సంఖ్యాకులు అష్షూరీయుల వర్గానికి చెందిన వారన్న విషయం మరచిపోవడం సులభమే. వారు ఏమి ఎరిగియున్నారో ఆ మేరకు వారు దేవునికి లెక్క చెప్పవలసినవారై యున్నారు. మరో విధంగా చెప్పాలంటే, పౌలుచే పలుకబడినట్టు అనేకులైన ఈ జనులు అన్య జాతి లోకానికి సంబంధించినవారు:

> ధర్మశాస్త్రములేని అన్యజనులు స్వాభావికముగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలను చేసినయెడల వారు ధర్మశాస్త్రము లేనివారైనను, తమకు తామే ధర్మశాస్త్రమైనట్టున్నారు. అట్టివారి మనస్సాక్షి కూడా సాక్ష్యమిచ్చుచుండగను, వారి తలంపులు ఒక దానిమీద ఒకటి తప్పుమోపుచు లేక తప్పులేదని చెప్పుచుండగను, ధర్మశాస్త్ర సారము తమ హృదయములయందు వ్రాయబడినట్టు చూపుచున్నారు. దేవుడు నా సువార్త ప్రకారము యేసుక్రీస్తు ద్వారా మనుష్యుల రహస్యములను విమర్శించు దినమందు ఈలాగు జరుగును (రోమా 2:14–16; ఎక్కువైన సందర్భం కొరకు, రోమా 1:18–2:16 చదువు).

సార్వత్రికమైన తండ్రిగా దేవుడు తన మానవ కుటుంబాన్ని ప్రేమిస్తాడు, అదే సమయంలో, ప్రత్యేకింపబడిన విధానంలో ఆయన హెబ్రీయులకు తండ్రియైయుండి, వారి ద్వారా ఆయన తన అద్భుతమైన కార్యాన్ని జరిగించాడు.

*సమస్త జనులపట్ల దేవుని అక్కరను చూచే మూడవ పెద్ద చోటు ప్రవచనం.* ఏర్పరచబడిన తన ప్రజలను దేవుడు నడిపించుచుండగా, తన వాక్యము ద్వారా భవిష్యత్ విషయాలను గూర్చి ఆయన వారి కన్నులను నెమ్మదిగా తెరువనారంభించాడు. ఆయన వారిని ఏర్పరచుకున్ననాడు, తన ప్రజలతో ఆయన చేసిన వాగ్దానాలను నమ్మకంగా నెరవేర్చాడు. ఈ వాగ్దానములు నిబంధన మూలముగా పద్ధతి ప్రకారమైనవై, ఎక్కువగా తాత్కాలికమైనవియు, షరత్తులమీద ఆధారపడేవైయున్నాయి. వాటికి ఎక్కువ భాగం నిత్యత్వానికి సంబంధించినవిగాని, లేక మార్చదగనవి గాని చిత్రింపబడలేదు. ఉదాహరణకు, "హెబ్రీ జాతికి పితామహుడై" యుండేలా దేవుడు అబ్రాహామును కోరుకున్నాడు. ఈ ఎన్నిక ఆది. 12:1–3నందు వాగ్దానం ద్వారా వ్యక్తపరచబడింది. ఏదియెలాగున్నా, షరత్తులు దానితో చేర్చబడ్డాయి; అనుసరించవలసిన నిబంధనయు ఉంది. "మరియు దేవుడు – నీవును, నీవుమాత్రమే గాక నీ తరువాత వారి తరములలో నీ సంతతియు **నా నిబంధనను గైకొనవలెను**" (ఆది. 17:9; ఒత్తి పలకడం నాది). సున్నతి ఈ నిబంధనకు గురుతైయుంది. అబ్రాహాము నిలిచియుండగా, "మరియు నీవు **నా మాట వినినందున** భూలోకములోని జనములన్నియు నీ సంతానమువలన ఆశీర్వదించబడునని" దేవుడు అబ్రాహామునకు మాట యిచ్చాడు (ఆది. 22:18; ఒత్తి పలకడం నాది).

సీనాయితో ఆరంభింపబడి, తన ప్రజలతో మోషే ధర్మశాస్త్రం దేవుని వాగ్దాన/ నిబంధనలో ఒక భాగమైయుంది. అది చట్ట రూపంలో ఉన్నప్పటికి, అది కూడా వాగ్దానాలు కలిగియుంది. ఏర్పరచబడిన దేవుని ప్రజలతో శాశ్వతముగా ఉండేలా గాని, షరత్తులు లేనివిగా గాని ఆ వాగ్దానాలు చిత్రింపబడియుండలేదు. ఉదాహరణకు, ఆజ్ఞలలో ఒకటి ఈ భూ సంబంధమైన వాగ్దానాన్ని కలిగియుంది: "నీ దేవుడైన యెహోవా **నీ కనుగ్రహించు దేశములో నీవు దీర్ఘాయుష్మంతుడవగునట్లు** నీ తండ్రిని నీ తల్లిని సన్మానించుము" (నిర్గమ. 20:12; ఒత్తి పలకడం నాది). అనేక ఉదాహరణలు చేర్చవచ్చు. విడివిడిగాను, స్పష్టంగాను ఉండు నిమిత్తం, ద్వితీయో. 26:16–30:20లో కన్పించే నిబంధనను తెలిపే దృశ్యాన్ని సూచించుదాం. ఇక్కడ దేవుని పక్షంగా ధర్మశాస్త్రపు వాగ్దాన/నిబంధన ఆయన ప్రజల పక్షంగా విధేయత అనే సంపూర్ణ బాంధవ్యం మనం చూస్తాం. ఇశ్రాయేలీయులు పొందిన భౌతిక సంబంధమైన దీవెనల స్వభావమే తిరిగి నొక్కి చెప్పబడింది.

సమాధి అనంతరమున్న జీవితాన్ని గూర్చి గాని, లేక "తరువాత రానున్న జీవితానికి" దేవుని దీవెనలు విస్తరింప జేయబడతాయని గాని దేవుని ప్రజలు సంపూర్ణంగా ఎరుగని వారైయున్నట్లు పై చెప్పబడిన భావాలన్నిటిలో గుప్తమై యుండలేదు. అయినా, ఈ భావాలు ఎంతయితే ఏమి జరుగుతుందో ఆశ్చర్యంగా ఉంటుంది.

బత్సెబకు పుట్టిన దావీదు బిడ్డ రోగియైయుండగా రాజైన దావీదు ప్రార్థించినట్టు మనం కనుగొంటాం. బిడ్డ చనిపోయిన తరువాత, ఆరాధించాలనే వాంఛను దావీదు కనుపరచాడు. అతని పరిచారకులు ఆశ్చర్యపోయారు. అతడు వారికి వివరించేదేమంటే – "ఇప్పుడు … నేనెందుకు ఉపవాసముండవలెను? వానిని తిరిగి రప్పించగలనా? **నేను వానియొద్దకు పోవుదును** గాని అతడు నా యొద్దకు మరల రాడు …" (2 సమూ. 12:23; నొక్కి పలకడం నాది). మరణానంతర జీవితమందలి విశ్వాసానికి యిది కాదనలేని ఉదాహరణయైనా, ఆయా వ్యాఖ్యాన కర్తలద్వారా అది ఊహించబడింది.[2]

ప్రవచన రచనలకు వెలుపట చేయబడిన యితర ప్రతిపాదనలు మరణానంతర – జీవితాన్ని స్థిరపరచుతున్నట్టు తరచుగా దృష్టించబడ్డాయి (యోబు 14:7–14; కీర్తన. 16:9–11; 73:24–26లను చూడు). తరువాత జీవితాన్ని గూర్చి స్థాపించే ఒక స్పష్టమైన ప్రతిపాదన ఏదంటే, "దేవుడు నన్ను చేర్చుకొనును పాతాళబలములోనుండి ఆయన నా ప్రాణమును విమోచించును" అనేది (కీర్తన. 49:15).[3]

ప్రవచన రచనలవైపు మనం తిరుగగా, రెండు ప్రతిపాదనలు నొక్కి చెప్పబడతాయి. మొదటిది యెషయా 26:19లో కన్పిస్తుంది: "మృతులైన నీ వారు బ్రదుకుదురు నా వారి శవములు సజీవములగును. మంటిలో పడియున్న వారలారా, మేల్కొని ఉత్సహించుడి. నీ మంచు ప్రకాశమానమైన మంచు భూమి తనలోని ప్రేతలను సజీవులనుగా చేయును." దాని సందర్భంలో ఈ లేఖన భాగము యూదులు బబులోను చెరనుండి విడిపింపబడుటయు, వారు తిరిగి తమ స్వదేశమునకు వచ్చునను విషయాన్ని గూర్చి తెలిపింది. ఇది వారికి క్రొత్త సెట్టింగ్, జీవితం, స్వతంత్రం, తన ఆలయములో వారి దేవునితో క్రొత్తదైన సంబంధమునై యుంది. చదువరులకు పునరుత్థానమనే భావము, పునరుత్థానముపట్ల విశ్వాసము లేనియెడల దేవుని ప్రజల పునరుద్ధరణను గూర్చి యెషయా

వర్ణించిన పునరుద్ధరణ సాదృశ్యము అర్థరహితంగా ఉంటుంది. అపార్థము వారిని చెడ్డ స్థితికి నడిపిస్తుంది. ఈ విధంగా, యిక్కడ సాదృశ్య రూపంగా, శరీర పునరుత్థానం మీద ఉన్న విశ్వాసం ఎంతటి బలీయమైనదంటే, ఆ విశ్వాసంమీద నిరీక్షణను ఆధారం చేసికోవచ్చు. రెండవ రిఫరెన్స్ దానియేలు 12:2, 3:

> మరియు సమాధులలో నిద్రించు అనేకులు మేలుకొనెదరు; కొందరు నిత్యజీవము అనుభవించుటకును, కొందరు నిందపాలగుటకును నిత్యముగా హేయులగుటకును మేలుకొందురు. బుద్ధిమంతులైతే ఆకాశమండలములోని జ్యోతులను పోలినవారై ప్రకాశించెదరు. నీతి మార్గమునననుసరించి నడుచుకొనునట్లు ఎవరు అనేకులను త్రిప్పుదురో వారు నక్షత్రమువలె నిరంతరము ప్రకాశించెదరు.

ఈ లేఖన భాగము నాలుగు ప్రధాన ఉపదేశాలను నొక్కి చెప్తుతోంది: (1) అనేకులకు పునరుత్థానము నిత్య జీవముగా పరిణమిస్తుంది. (2) తక్కినవారికి, నింద పాలవ్వడానికిని, నిత్యము హేయులుగా ఉండేలా పరిణమిస్తుంది. (3) పరలోకపు పరిధిలో బుద్ధిమంతులు ప్రత్యేకింపబడుదురు. (4) సువార్త ప్రకటించినవారు, తాము నీతిలోనికి నడిపించినవారితో కూడ నిరంతరం ప్రకాశిస్తారు.

"కన్సర్వేటివ్" బైబిలు పండితులు యెషయా గ్రంథం క్రీ.పూ. ఆరవ శతాబ్దాపు చివరి భాగం ఏడవ శతాబ్దపు తొలి భాగంలో వ్రాయబడినట్టును, దానియేలు రచన క్రీ.పూ. ఆరవ శతాబ్దంలో వ్రాయబడినట్టును నమ్ముతారు. అబ్రాహాము పిలువబడిన కాలం మొదలుకొని, అనేకులకు దీవెనకరమైయుండు శరీర పునరుత్థానాన్ని గూర్చి దేవుడు ప్రవచన రూపంగా పలుక నారంభించింది కొలిస్తే చాల చివరి కాలమే ఔతుంది. ఈ సుందరమైన దృశ్యము తెరువబడగా, ఆత్మసంబంధమైన తండ్రిగా దేవుడు తన పాత్రను నెరవేర్చవలసిన కాలము ఆసన్నమయ్యింది.

## ప్రత్యక్షత యొక్క కార్యసిద్ధి

(దేవత్వంలో) దేవుడు శాశ్వితుడగు తండ్రిగాను, (సృష్టిలో) సార్వత్రికమైన తండ్రిగాను, (వాగ్దాన/నిబంధనలో) ఎర్పరచబడినవారికి తండ్రిగాను మనం చూచాం. సార్వత్రికమైన తండ్రియొక్క పాత్ర ప్రత్యేకింపబడిన తండ్రి అనేదానిమీద ఎలా పడిందో, మరియు ఆయన ఆత్మ సంబంధమైన తండ్రి యొక్క పాత్ర ప్రత్యేకింపబడినవారికి తండ్రి అనేదానిమీద ఎలా పడిందో క్లుప్తంగా ఆలోచించాం. ఇప్పుడు మనం దేవుడు ఆత్మసంబంధమైన తండ్రిగా అనేదాన్ని వివరంగా చదువ తిరిగాం.

ఒకదానిమీద ఒకటి పడేలా, దేవుని సంకల్పం చరిత్రయొక్క శకములలో తెరువ బడినా, వాస్తవంగా చరిత్ర యొక్క వేదికమీద ఒక గొప్ప సంకల్పంగా ప్రదర్శింపబడింది. రిలే పరుగు పందెము మంచి ఉదాహరణగా యివ్వబడుతుంది. వాస్తవానికి రిలే పరుగు పందెం ఒకే పరుగు పందెమైయున్నా, పొట్టి కొయ్యను తన జట్టులోని మరి యొకనికి అందించేటప్పుడు ఎంతో కొంత ఓవర్‌లాపింగ్ జరుగుతుంది. అలాగే, దేవత్వం, తన

ముగ్గురు వ్యక్తులలో, తన ఘనమైన సంకల్పంలో ఎంతో కొంత పనిలో సంబంధం కలిగియుంటారు. తండ్రియైన దేవుని ప్రధానమైన పాత్రను మనం యిందులో నొక్కి చెప్పుతున్నాం, కాని దేవత్వం యొక్క సంపూర్ణత యొక్క పాత్రను మనం యిక్కడ తగ్గింప జూడడం లేదు.

దేవుని ప్రత్యక్షత యొక్క కార్యసిద్ధి అని మనం పిలిచే దానిచేత మన పఠనంలో కొలతలేనంతగా సహాయం చేయబడతాం. పునరుత్థానమనే అంశాన్ని మనం గుర్తించే టప్పుడు యిది మన ముందుకు ముందుగానే వచ్చింది. దాని ఆరంభ దశలోని అభివృద్ధియందే, మరణానంతర జీవితం అంటే శరీర పునరుత్థానమనే భావన తప్పక చొరవు చేసికోనవసరం లేదు. పాత నిబంధనలో[4] "Sheol" అనే పద ప్రయోగం చుట్టు అస్పష్టత ఉన్నందువలన ఇది జరిగియుండవచ్చు. ఏదియెలాగున్నా, యెషయా, దానియేలు అనే ప్రవచన గ్రంథాల్లో మనం చూచినట్టు, నేరైన ప్రతిపాదనలే మృతుల శరీర పునరుత్థానాన్ని స్థాపించాయి. యెషయాకు గాని దానియేలుకు గాని ఉన్న మేథా సంపన్నతను బట్టి వృద్ధి చెందిన ఈ ఎరుక కలిగింది కాదు. దేవుని ప్రవక్తలుగా, వారు దేవుని ప్రత్యక్షతను పొందారు.

దేవుని ప్రత్యక్షత యొక్క కార్య సిద్ధి మన పఠనంలో మరొక యుక్తమైన విధానంలో వస్తుంది. మోషే ప్రజలతో దేవుని వాక్కులు పలుకుతూ ఉండగా, "ఒక ప్రవక్త"ను అతడు సూచిస్తున్నాడు గమనించు:

> ... నీ దేవుడైన యెహోవా నీ మధ్యను నా వంటి ప్రవక్తను నీ సహోదరులలో నీకొరకు పుట్టించును, ఆయన మాట నీవు వినవలెను. మరియు యెహోవా నాతో ఇట్లనెను ... "వారి సహోదరులనుండి నీవంటి ప్రవక్తను వారికొరకు పుట్టించెదను; అతని నోట నా మాటల నుంచుదను; నేను అతని కాజ్ఞాపించునది యావత్తును అతడు వారితో చెప్పును. అతడు నా నామమున చెప్పు నా మాటలను విననివానిని దాని గూర్చి విచారణ చేసెదను" (ద్వితీయో. 18:16–19).

దాని సందర్భంలో, తన సేవకులైన తన ప్రవక్తల ద్వారా దేవుడు పలికిన అధికారపు సందేశాన్ని ఈ లేఖన భాగము సూచింపవచ్చు. శతాబ్దంలో మోషే, యెషయా, యెహెజ్కేలు, ఆమోసువంటివారి ద్వారా శతాబ్దాలలో గుండ అది మార్మోగుతూ ఉండవచ్చు. ఏదియెలాగున్నా, దేవుని ప్రత్యక్షత యొక్క కార్యసిద్ధివలన, ఈ ప్రవచనమందు పొదిగించబడి తగిన కాలంలో చేర్చబడిన భావంతో రూపొందినట్లు క్రొత్త నిబంధనలో మనం కనుగొంటాం. "ఇశ్రాయేలు జనులతో" కూడిన ఒక గుంపుతో పేతురు మాట్లాడినప్పుడు, పుట్టింపబడు అధికార పూర్వకమైన ప్రవక్తయని మోషే మెస్సీయాయై ఉన్న యేసును గూర్చి పలికినట్టు తెలిపాడు.[5]

బైబిల్లో కన్పించే ప్రత్యక్షత యొక్క కార్య సిద్ధికి సంబంధించిన ఈ రెండు ఉదాహరణల సందేశం మన స్టడీతో నేరైన సంబంధముంది. మొదటిగా మన పట్ల దేవునికి మొత్తంమీద ఏర్పాటు ఉన్నట్టు మనం చూచాం. దేవుని పక్షంగా అది ముక్కలుగా చేయబడిందో, క్లిష్ట పరిపూర్ణతలో దేవుని సంకల్పం ఆశ్చర్యంగా ప్రత్యక్షపరచుకొనడాన్ని మనం గమనించ

గలుగుతున్నప్పుడు, రెండవదిగా, మనం కృతజ్ఞత గలిగియున్నాం.

మెస్సీయాయైన యేసు ఈ లోకానికి అవతరించడంలో తగినంత ప్రచారం యివ్వ బడింది. అధికార పూర్వకమైనవాడైనట్లు మోషే ఆయనను సూచించాడు. పాత నిబంధనలో మెస్సీయాను గూర్చిన లేఖన భాగాలు తరచుగా కన్పిస్తాయి.[6] "మెస్సీయా" (హెబ్రీ: *mashiah*; గ్రీకు: *Christos*) అనే పదానికి "అభిషిక్తుడు" అని అర్థం.[7]

ఇశ్రాయేలు రాజు దేవుని "ఆనంద తైలముతో" అభిషేకింపబడినట్టు కీర్తన రచయిత పలికాడు:

> దేవా, నీ సింహాసనము నిరంతరము నిలుచును
> నీ రాజదండము న్యాయార్థమైన దండము.
> నీవు నీతిని ప్రేమించి భక్తిహీనతను ద్వేషించుచున్నావు
> కావున దేవుడు నీ దేవుడే చెలికాండ్రకంటె హెచ్చుగునట్లుగా
> నిన్ను ఆనందతైలముతో అభిషేకించి యున్నాడు (కీర్తన. 45:6, 7).

మెస్సీయాగా దేవుడు తన కుమారుని సెలెక్టు చేసికొన్న దాన్ని సూచించడానికి ఈ లేఖన భాగం ఉపయోగింపబడినట్టు ప్రత్యక్షత యొక్క కార్యసిద్ధి అనే సాధారణమైన కార్యముచే కనుగొన్నాం (హెబ్రీ. 1:8, 9).

తన కుమారుడు ఏమి చేయునట్లు తండ్రి ఏరుకున్నాడు లేక "అభిషేకించాడు?" ఆ ప్రశ్నకు సమాధానం ఎన్నడూ చేయబడనంత విశేషమైన ప్రతిపాదనలలో ఒకదానియందు ఉంది. యోహాను 3:16, 17ల్లో జవాబు చెప్పబడినట్టు మనం కనుగొంటాం:

> దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకే గాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు.

1 తిమోతి 1:15లో పౌలు ఈ సత్యాన్ని మనకు దయచేశాడు: "పాపులను రక్షించుటకు క్రీస్తుయేసు లోకమునకు వచ్చెనను వాక్యము నమ్మతగినదియు పూర్ణాంగీకారమునకు యోగ్యమైనదియునై యున్నది. అట్టి వారిలో నేను ప్రధానుడను."

ఇట్టి దేవుని విమోచనా సంకల్పం యొక్క క్లిష్టతను నీవు ఎన్నడైనా ఆలోచించావా? అతడు పాపం చేసినప్పుడు దేవుడు నరుని ఎందుకు సంపూర్ణంగా తుడిచివేయలేదో – లేక ఆయన నేరుగా వెళ్లి నరుని రక్షించబూని అలా చేయలేదో యోచించావా? గత తరములన్నిటను ఆయన సంకల్పం ఎందుకు ఫలము కలిగిస్తుంది? ఈ ప్రశ్నలవలన ఏర్పడే కష్టాలు దేవుని స్వభావాన్ని బట్టి, మానవ జాతిని బట్టి కలిగాయని చెప్పడం దాదాపు హాస్యాస్పదంగా ఉంటుంది – కాని అది సత్యం.

దేవునికిని మానవాళికిని మధ్యగల సంబంధంలో వచ్చిన ప్రధాన వృద్ధిని గమనించుదాం. దేవుడు ప్రేమామయుడు, పరిశుద్ధుడు, న్యాయవంతుడు, కృపగలవాడు, మరియు

క్షమించువాడు. ఆయన మానవ సృష్టి దేవునిలా – పరిశుద్ధంగా చేయబడింది. దేవుడు స్త్రీ పురుషులనుగా చేసింది ప్రేమా కార్యం – ప్రేమ ఎల్లవేళలా రెస్పాన్స్ (ప్రతిచర్య)ను వెదకుతుంది. విధిగా చేయవలసింది ప్రేమ కార్యం కాదుగాని యిచ్చి పుచ్చుకొనేదే ప్రేమ. దేవుని ప్రేమకు మానవ ప్రతిచర్య నిజమైనదై ఉండాలంటే, వారికి ప్రియమైనది ఎన్నుకోగల స్వాతంత్ర్యం ఉండాలి; లేకుంటే వారి బాంధవ్యము ప్రేమ పూర్వకమైనదిగాను దైవికమైనదిగాను ఉండనేరదు. దేవునికి మారుగా తమ్మును తాము తృప్తిపరచుకోవాలన్న తప్పుడు తీర్మానానికి వారు వచ్చి చేరుకున్నారు. దేవునియొక్క పరిశుద్ధతయనే అసలైన స్వభావాన్నిబట్టియు, మానవుని పాప భూయిష్టతనుబట్టియు వారిరువురి మధ్య చీలిక ఏర్పడింది.

తన ప్రేమా స్వభావమునందు, దేవుడు ఉభయులకు అంగీకారమైన ప్రేమా బాంధవ్యంలోనికి "వేరై పోయినవారిని" కొని రావాలని చేరువకు వచ్చాడు. ఏదియెలాగున్నా, ఇందులో చిక్కు కలిగించెడి ముఖ్య భాగాలున్నాయి. వారి పాపపు స్థితిలో దేవుడు తిరిగి వారిని అంగీకరించలేదు, ఎందుకంటే ఆయన పరిపూర్ణమైన పరిశుద్ధుడు. పరిపూర్ణమైన నిష్కళంకము కళంకంతో కలిసిపోలేదు. వారి పాపములను దేవుడు ఊరకయే క్షమించలేదు ఎందుకంటే ఆయన నీతి న్యాయములలో పరిపూర్ణుడు. పాపానికి దాని వెల ఉంది. న్యాయం దాన్ని కోరుతుంది.

అధిరోహించలేని లేక దాటలేని సందిగ్ధావస్థకు సర్వజ్ఞుడైన దేవుడు తన జ్ఞానంలో పరిష్కారాన్ని చూచాడు. బైబిలు పేజీలలో అది విప్పబడి వేల సంవత్సరాలుగా అది విస్తరిస్తుంది. మనం చదివినట్టే, సమస్త జనములు ఎవరివలన ఆశీర్వదింపబడతారో, ఆ ప్రత్యేకమైన ప్రజలను ఆయన పిలుచుకున్నాడు. ఆ జనులు విగ్రహారాధనవైపుకు ఎలా తిరిగి, ఆయన ప్రేమను పరీక్షించి, ఆయన చట్టాలను ఎలా మీరిపోయారో మనం చూచినప్పుడు ఆశ్చర్యపోయాం. ఆయన కనుపరచిన ఓర్పు, దీర్ఘశాంతాలు మనలను అబ్బురపరచాయి. ఆయన తన ప్రవక్తలద్వారా వారిని తిరిగి రమ్మని పిలిచాడు. సమస్త జనులకు దీవెనను తెచ్చే మెస్సీయా రాకను గూర్చి ఆ ప్రవక్తల ద్వారా ఆయన వారికి జ్ఞప్తి చేసికొంటూవచ్చాడు.

అంతిమ పరిష్కారంకొరకు దేవుడు ఆయన మార్గాన్ని సిద్ధపరచుకొంటున్నాడు. అది అంత తేలికైన పరిష్కారం కాదు, కాని పరిపూర్ణమైన పవిత్రుడు, న్యాయవంతుడు, ప్రేమామయుడైన దేవుని ఏ స్వభావ లక్షణాన్ని అతిక్రమించకుండ ఉండడానికి అది ఒకే ఒక మార్గం. పవిత్రమైన స్థితిలో నరులను సమాధాన పరచుకొనడానికి ఆయనకు పరిష్కారం ఒక్కటే.

ప్రత్యేకపరచుకొన్న వారికి తండ్రిగా, తాను ఏర్పరచుకొన్న ప్రజలకు ఆయన అమూల్యములును అత్యధికములునైన వాగ్దానాలు అనుగ్రహించాడు. అబ్రాహాము సంతతిద్వారా రాబోయే మెస్సీయాను గూర్చియు, సమస్త దేశ జనములు ఆయన ద్వారా ఆశీర్వదింపబడుదురనే సత్యాన్ని గూర్చియు ఆయన ప్రవచన రూపంగా పలికాడు. గనుక, మానవ జాతిని సమాధానపరచుకొనే ప్రయాసలో దేవుడు తన కొరకు యింకొక పాత్రను సంకల్పించుకున్నాడు. సృష్టిలో ఆయన సార్వత్రిక తండ్రిగా వహించిన పాత్ర రక్షించడానికి

సరిపోదని మనకు తెలుసు, ఎందుకంటే రక్షణయొక్క దీవెనలు మానవాళియంతటికి లభ్యమయ్యే సమయం కొరకు మార్గం సిద్ధపరచడంలో ఆయన ఏర్పరచబడిన జనులకు తండ్రి అయ్యాడు. అందువలన, సార్వత్రికమైన తండ్రిగా ఆయన చేసిన పనులుగాని, ఏర్పరచబడినవారికి తండ్రిగా ఆయన చేసిన పనులుగాని కట్ట కడపటి పరిష్కారంగా ఉండునట్టు ఆయన తలపెట్టలేదు.

## విమోచనా సంకల్పం

ఆత్మసంబంధమైన తండ్రిగా ఆయన తన కుమారుని సిలువపై పవిత్రమైన, అమూల్యమైన, పరిపూర్ణమైన బలిగా సర్వ మానవ పాపములకొరకు సమర్పించినప్పుడు, దేవుని అంతిమ పరిష్కారము చారిత్రక వాస్తవమయ్యింది. ఈ బలిని గూర్చి చర్చించడం కష్టం. దీని ముఖ్యాంశాలను మనం చెప్పుకోవచ్చు గాని, వాటిని గ్రహించలేం. మన గ్రహింపు అంతటినిమించిన ప్రేమా కొల కొల పరిమాణాలు దానికి ఉన్నాయి. దేవుడు చూస్తున్నట్టుగా, పాపం యొక్క శక్తి దాని భయంకరత్వం అది ఉదహరిస్తుంది, దానికి భిన్నంగా మానవ దృష్టిలో పాపం వ్యక్తిత్వపు లోపంగా గోచరిస్తుంది. దేవుడు తన వాగ్దానాలకు నమ్మకంగా ఉండాలనే కృత నిశ్చయత తీక్షణమైన వాస్తవికతతో అది మనలను ఒప్పిస్తుంది. ఏదోవిధంగా మన పాపాలను పోగొట్టుకోవాలనే మన అహంభావ తత్వాన్ని అది ధ్వంసం చేస్తుంది. తన కుమారుని అంగీకరించి ఆయనకు తమ్మును లోబరచుకొనే వారి పాపములను క్షమించుచుతూ, ఆయన పరిశుద్ధుడుగాను, న్యాయవంతుడుగా నిలిచియుండడానికి గాను తన కుమారుని బలిగా అర్పించిన దేవుని నిజాయితీని మనం చూచి ఆశ్చర్య చకితులమగునట్లు అది మనలను చేస్తుంది.

ఆత్మసంబంధమైన తండ్రితో తన కుమారునికి గల అత్యంత సన్నిహితమైన బాంధవ్యాన్ని గూర్చి లేఖనాలు గొప్ప వివరాలతో పలుకుతున్నాయి. “అయితే కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను; ఆయన స్త్రీయందు పుట్టి, మనము దత్తపుత్రులము కావలెనని ధర్మశాస్త్రమునకు లోబడియున్నవారిని విమోచించుటకై ధర్మశాస్త్రమునకు లోబడినవాడాయెను” అని మనం చదువుతాం (గలతీ. 4:4, 5). నమ్మశక్యమైన తీరులో యేసు కన్యయైన మరియ గర్భమందు జన్మించడమే దేవుని కుమారుడు “స్త్రీయందు పుట్టడమై”యుంది. మరియ దూతచేత యిలా చెప్పబడింది, “ –పరిశుద్ధాత్మ నీమీదికి వచ్చును; సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును” (లూకా 1:35).[8]

మోషే ధర్మశాస్త్రం అమలులో ఉన్న కాలంలోనే ప్రభువైన యేసు జన్మించారు, ఆయన తన జీవితాన్ని ధర్మశాస్త్రం క్రిందనే జీవించారు. ఏదియెలాగున్నా, త్యాగపూరితమైన తన మరణమందు ఆయన, “వ్రాత రూపకమైన ఆజ్ఞలవలన మనమీద రుణముగాను, మనకు విరోధముగాను నుండిన పత్రమును మేకులతో సిలువకు కొట్టి, దానిమీది చేవ్రాతను తుడిచివేసి, మనకు అడ్డములేకుండ దానిని ఎత్తివేశారు” (కొలస్సీ. 2:14; హెబ్రీ. 10:5-10 చూడు).

క్రీస్తు ప్రభువు యొక్క బలి ధర్మశాస్త్రము యొక్క నెరవేర్పు మాత్రమే అయ్యుండక, దాని క్రింద నమ్మకంగా జీవించిన వారి విమోచనకు అది సాధనమైయుంది. ఇలా మనం చదువుతాం:

> ఈ హేతువుచేత మొదటి నిబంధన కాలములో జరిగిన అపరాధములనుండి విమోచనము కలుగుటకై ఆయన మరణము పొందినందున, పిలువబడినవారు నిత్యమైన స్వాస్థ్యమును గూర్చిన వాగ్దానమునుపొందు నిమిత్తము ఆయన క్రొత్తనిబంధనకు మధ్య వర్తియై యున్నాడు (హెబ్రీ. 9:15).

"కుమారులకున్న సంపూర్ణ హక్కులు మనముపొందునట్లు" కూడా ఈ బలి చేయబడింది (హెబ్రీ. 12:7-11).

ప్రభువైన యేసుయొక్క భూనివాస జీవితాన్ని గూర్చి మనం పఠించేటప్పుడు, తన పరలోకపు తండ్రితో ఆయనకున్న సన్నిహిత సంబంధంచే ప్రభావితం చేయబడతాం. చిన్న తనంలో సహితం, తన తండ్రి పనులమీద ఉండాలన్న విషయం ఆయన గుర్తెరిగి యున్నాడు (లూకా 2:29). తన బాప్తిస్మమందు వ్యక్తిగతమైన తన పరిచర్య ప్రారంభంలో, ఆయన తండ్రి బహుగా శ్రద్ధ చూపాడు. తన కుమారుని యెడల ఆయన ప్రేమను ఆయనయందలి తన ఆనందాన్ని తండ్రి ప్రకటించాడు (మత్తయి 3:17). ప్రభువు రూపాంతరం పొందే సమయంలో, తన కుమారుని పట్ల ఆయన ప్రేమను ఆనందాన్ని వ్యక్తపరచి – "ఈయన మాట వినుడి!" అని ఆయన నొక్కి చెప్పాడు (మత్తయి 17:5).

తండ్రితో తనకున్న సన్నిహితమైన బాంధవ్యం ప్రభువైన యేసుయొక్క ప్రార్థనలు బయలుపరుస్తూ ఉంటాయి. విస్తరించి రికార్డు చేయబడిన ఆయన ప్రార్థన సృష్టికి ముందు తన తండ్రితో ఆయనకున్న మహిమ, భూమిమీద ఆయన తన తండ్రిని మహిమపరచిన విధానం చూపుతోంది. తన తండ్రికున్న నిత్య ప్రేమను గూర్చియు తనతో కూడ తన్ను అనుసరించేవారును ఉండాలనే ఆయన కోర్కెను గూర్చియు ఆయన పలికాడు (యోహాను 17:5, 24, 26 వచనాలను గమనించు). తన అతి క్లిష్టమైన అనుభూతిలో సహితము తన తండ్రి చిత్తమే నెరవేర్చబడాలని ప్రభువు ప్రార్థించారు. సిలువపై ఆయన మరణం ఆసన్నమైనప్పుడు, "నా తండ్రీ, సాధ్యమైతే ఈ గిన్నె నా యొద్దనుండి తొలగిపోనిమ్ము, అయినను నా యిష్ట ప్రకారము కాదు నీ చిత్త ప్రకారమే కానిమ్ము అని ప్రార్థించెను" (మత్తయి 26:39). ఆయన సిలువపై వ్రేలాడుతున్నప్పుడు, "తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుము" అని ప్రార్థించాడు. తరువాత, ఆయన మరణించుచుతూ చివరి మాటలుగా, "తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాననెను" (లూకా 23:34, 46).

యేసు క్రీస్తుకు దేవుడు నిజముగా ఆత్మసంబంధమైన తండ్రియైయున్నట్టు మనం నేర్చుకొంటున్నాం. తన మరణం ద్వారా ప్రభువైన యేసు పాత నిబంధన (మోషే ధర్మశాస్త్రాన్ని) నెరవేర్చి, క్రొత్త నిబంధనను స్థాపించినను, ఆయన పాత నిబంధన క్రిందనే జీవించి మృతి పొందాడు. యూదుడుగా మానవ రాజవంశమైన దావీదు సంతతిగా (లూకా 3:23-31), "ఇశ్రాయేలు యింటిలో నశించిన గొర్రెల యొద్దకే" ఆయన

పంపబడినవాడై (మత్తయి 15:24), మోషే ధర్మశాస్త్రం క్రిందనున్న తన స్వజనులకే ఆయన బోధించుతూ, ఉపదేశిస్తూ ఉన్నాడు. అన్యజనులు అప్పుడప్పుడు, ఆయన యొద్దకు వచ్చినప్పుడు, ప్రభువు ప్రత్యుత్తరమిచ్చారు [ఉదా: మత్తయి 15:21-28]. గనుక, తండ్రిని గూర్చి ఆయన చేసిన ఉపదేశము దేవుడు ప్రత్యేకింపబడిన జనమునకు, తండ్రియని ఎరిగిన వారికి మాత్రమే ఉద్దేశింపబడింది. దేవుడు "మీ తండ్రి"యని ఆయన తరచుగా పలికాడు (మత్తయి 5:16, 45, 48; 10:29).

పాప భరితులైన మానవాళితో ఆయన వైఖరిలో దేవుడు ఎంతో ఎక్కువైన విస్తారమైన యుగాన్ని తెరువనున్నట్లు మనం చూచాం. తన కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా దేవుని ఆత్మసంబంధమైన తండ్రిగా చూచే అవకాశం ప్రతివానికి లభించే కాలం "పూర్తిగా వచ్చింది." గనుక, తన శిష్యులతో ప్రభువు తన తండ్రి చిత్తాన్ని గూర్చి మాట్లాడి, ఆ తండ్రి చిత్తాన్ని గైకొనే ప్రాధాన్యతను ఆయన వారికి వివరించడంలో ఆశ్చర్యము లేదు (మత్తయి 7:21). దేవుడు తండ్రియని, తాను వారి సహోదరుడని కుటుంబ సంబంధమైన బాంధవ్యాన్ని ఆధారం చేసికొని, తండ్రికి తన విధేయత యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పాడు (మత్తయి 12:48-50). ఈ కుటుంబ సంబంధమైన పరిధిని పిలువకయే వచ్చి జొరబడే వారివలన చెడగొట్టడానికి తండ్రి చిత్తం అనుమతించదు (మత్తయి 15:13).

దేవుడు తన తండ్రియని ప్రభువైన యేసు తరచుగా తెలిపాడు. "**నా** తండ్రి" అంటూ తన సొంతమనే సర్వ నామంతో ఆయన ప్రత్యేకించి తన శిష్యులకు తెలిపాడు (మత్తయి 18:35; 20:23; ఒత్తి పలకడం నాది). ఆయన వారికి యిలా బోధించాడు కూడా, "మనుష్యులయెదుట నన్ను ఒప్పుకొనువాడెవడో పరలోకమందున్న నా తండ్రియెదుట నేనును వానిని ఒప్పుకొందును" (మత్తయి 10:32, 33). ఈలాటి ఉపదేశములు - యింకను చాలా ఉన్నాయి - తన శిష్యులను, ప్రత్యేకించి ఆయన అపొస్తలులను, దేవుడు తన తండ్రియని చెప్పుకున్న దాని విషయంలో ఏదో ప్రత్యేకత ఉన్నట్టు గమనించేలా మేల్కొల్పేవే.

తొలుతనుండి ప్రభువైన యేసుకు తల్లిగానున్న మరియకు ఈ "రహస్యం" తెలుసు. దైవికమైన ఆయన ఆది లేక మూలం ఆమెకు ఎరుకయే. అద్భుతమైన ఆయన జన్మ యొక్క వాస్తవమైన స్వభావం ఆమె తప్పక ఎరుగును. ఆమె భర్తయైన యోసేపు నీతిమంతుడై యుండి, మరియ యొక్క గర్భాన్ని గూర్చి వివేచనగలవాడై ఉన్నాడు. ప్రభువైన యేసు యింకను లేత ప్రాయముగల బాలుడైయున్నప్పుడు, యోసేపుతో నిమిత్తం లేకుండానే ఆయన తన తండ్రిని గూర్చి మాట్లాడాడు. "ఆయన తల్లి ఈ సంగతులన్నిటిని తన హృదయములో భద్రము చేసికొనెను" (మత్తయి 1:18-25; లూకా 1:26-38; 2:41-52).

తనకును తన తండ్రికిని మధ్యనున్న ఏకైక బాంధవ్యాన్ని ఒకవేళ ఆయన శిష్యులు గ్రహించియుండవచ్చు. ఏదియెలాగున్నా, ఆ ఎరుక వారికి నెమ్మదిగానే సంప్రాప్తించింది లేక వచ్చింది. అయినా, వారికి మాత్రం దేవుడు తండ్రికాదా? ఇశ్రాయేలును దేవుడు తన కుమారుడని పిలువలేదా? (యిర్మీయా 31:9). ప్రభువైన యేసు వారికి బోధించినట్టు, వారు మాత్రం దేవుని "తండ్రీ"యని సంబోధించలేదా? (మత్తయి 6:9నుండి). అవును,

వారు అలా చేయగలరు, చేశారు కూడా.

దేవుడు వారి తండ్రియనే ఇశ్రాయేలీయుల భావనను గూర్చి మనం పాత నిబంధనలో చదివాం. ప్రభువైన యేసు దినాల్లో యూదా మతము తండ్రిగా దేవుడు అనే భావనతో బాగుగా ఎరుక కలవారైనట్టు ప్రదర్శింపబడిన విషయం కూడా మనకు తెలుసు.

ఏదియెలాగున్నా, దేవునితో ప్రభువైన యేసుకుగల తండ్రి/కుమారుల ప్రత్యేకమైన బాంధవ్యం యొక్క పూర్తి స్పందన గ్రహించడం యూదులకు కష్టతరమయ్యింది. దేవుని కుమారుడుగా యేసుక్రీస్తు "దేవుని కుమారులని" పిలువబడినవారికంటె ఏ విధంగా వ్యత్యాసమైనవాడో ఎరగడానికి వారివలన ఏమౌతుంది? ఆయనకు ముందు గొప్ప నాయకులనబడినవారు దేవుని కుమారులని పిలువబడలేదా? (2 సమూ. 7:14; కీర్తన. 89:26, 27). అవును. ఆత్మసంబంధమైన తండ్రియగు దేవునివలన, "సంపూర్ణ సత్యాన్ని" గ్రహించడానికి, ప్రత్యక్షతయే కావలసివచ్చింది.

కన్యయైన మరియ బిడ్డను కంటుందన్న సందేశాన్ని తెచ్చిన దూత యోసేపుతో చెప్పిందేమంటే: "ఆమె గర్భము ధరించినది పరిశుద్ధాత్మవలన కలిగినది; ఆమె యొక కుమారుని కనును; తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను" (మత్తయి 1:20బి, 21). ఈలాగున యెషయా ప్రవచనం యొక్క రెండవదైన నెరవేర్పు సంభవించింది: "ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును ఆయనకు ఇమ్మానుయేలను పేరుపెట్టుదురు." ... ఇమ్మానుయేలను పేరునకు భాషాంతరమున దేవుడు మనకు తోడని అర్థం (మత్తయి 1:22, 23; యెషయా 7:14). లోకంలోనికి అవతరించడంలో ప్రభువైన యేసు అద్భుతమైన జన్మను అనుభవించాడు మరియు కుమారుడైన దేవుడని న్యాయ సమ్మతియైన గుర్తింపును ఆయన పొందవలసి యున్నాడు! మనం ముందుగా చెప్పుకున్నట్టే మరియ అనేక విషయాలను తన హృదయంలో దాచుకుంది.

చెప్పబడినంత సీరియస్‌గా మనం యిదంతా తీసికోగలిగినట్టయితే, ఇది ఎంత ఆశ్చర్యకరమైనదిగా ఉంటుందో మనం గుర్తించగలం. లోకము యొక్క చరిత్ర ఎదురు చూడబడిన మార్గంనుండి దిశ మార్చుకొంటూ పోతుంది. కాలాలు మారిపోతున్నాయి. నూతనమైనదియు మహిమాయుక్తమైనదినైన శకము సిద్ధపాటులో ఉంది. అంతటి స్థూలత్వానికి కేవలం మర్త్యులైనవారిని సంఘటనలతో కలపడం కష్టం. ప్రభువైన యేసు యిక్కడ ఉన్నప్పుడు గురుతులతో ఆయనను గుర్తించడానికి జనులు తంటాలుపడ్డారు. ఎలాగంటే, ఘనమైన సత్యాలను వివేచించడానికిగాను మత్తయి, మార్కు, లూకా, యోహానులనే తెరువబడిన సువార్తలను చూచే భాగ్యం వారికి లేకపోయింది.

తన కుమారుని యొక్క నిజమైన స్వభావాన్ని బయలుపరచడంలో తండ్రి పట్టువిడువక యున్నట్టు మనం చదువగలం. ఉదాహరణకు, ప్రభువైన యేసును వర్ణించే నతనియేలు మాటల్లో సత్యముంది: "బోధకుడా, నీవు దేవుని కుమారుడవు, ఇశ్రాయేలు రాజువు" (యోహాను 1:49). ప్రభువు అతని నిష్కాపట్యాన్ని మెచ్చుకున్నాడు – అయితే ఆ మాటలు యూదుల జాతీయతతో కూడినవై ఆ కాలాలకు సంబంధించిన మానసిక స్థితిలో మిళితమైనవికావా? ఆలాటి ప్రభావాలకు నతనియేలు దూరుడా?

దావీదు, సొలొమోనుల క్రింద తమ పూర్వికులు అనుభవించినట్టి మహిమాయుక్తమైన పరిపాలనల వంటిది దేవుని అభిషిక్తుడైన, ఏర్పరచబడిన కుమారుడగు రాజుకొరకు కనిపెట్టుతూ, ఆయన ప్రభావముగల ఏలుబడిలో వారి జాతీయత పునరుద్ధరింపబడడానికి యూదులు బహుగా అపేక్షిస్తున్నారు. యూదుల జన సమూహాలు యేసు రాజు కావాలని బహుగా అభిలషించారు (యోహాను 6:15).

ఒక సందర్భంలో, మరణంపై ప్రభువైన యేసు కనుపరచిన శక్తిని చూచి జనులు బహుగా ఒప్పింపబడ్డారు. " –మనలో గొప్ప ప్రవక్త బయలుదేరియున్నాడనియు," దేవుడు తన ప్రజలకు దర్శనమనుగ్రహించెననియు వారు చెప్పారు (లూకా 7:16). దీనితో వారందరు భయాక్రాంతులయ్యారు కాని వారు అలా ప్రకటించినప్పుడు ఆయనను కుమారుడైన దేవుడుగా గుర్తించారా? ఆయన కార్యములవలనను మాటలవలనను దేవుడు దర్శించడాన్ని ఇశ్రాయేలీయులు చూచారు – దేవుడు సశరీరుడుగా ప్రత్యక్షమవ్వడం అందులో గుప్తమైనట్టు లేదు.[9] ఎప్పుడు ప్రభువు తన దేవత్వాన్ని నేరుగా స్థాపించబూనాడో, అపహాస్యము, ద్వేష భావము, మత నాయకులనుండి హింస ఆయనకు ఎదురయ్యింది (యోహాను 8:42–59).

ప్రభువైన యేసును గూర్చి పండితుడైన నీకొదేము – "బోధకుడా, నీవు దేవుని యొద్దనుండి వచ్చిన బోధకుడవని మేమెరుగుదుము; దేవుడతనికి తోడైయుంటేనేగాని నీవు చేయుచున్న సూచక క్రియలను ఎవడును చేయలేడని" అభిమానంతో అన్నాడు (యోహాను 3:2). ఒక "ఉపదేశకుడు" మరొక "ఉపదేశకునితో" అన్నట్టు, యేసు చేసిన సూచక క్రియలయందు నీకొదేము దేవుని శక్తి, ఆయన దీవెనను వీక్షించాడు. నీకొదేము అంతకంటే ఎక్కువ చూచాడా? అవసరం లేదు. ఏదియెలాగున్నా, తన కుమారునియొక్క నిజ స్వరూపాన్ని బయలుపరచడంలో దేవుడు నిర్మాణాత్మకంగా పని చేస్తున్నాడని మనకు తెలుసు. వృద్ధి చెందెడు దేవుని ప్రత్యక్షత కొనసాగింది.

ప్రభువు అడిగిన ప్రశ్నకు బదులుగా, పేతురు ఒక గంభీరమైన ఒప్పుకోలును జరిపించాడు "నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువు" (మత్తయి 16:16). ముందుగా ప్రస్తావించిన వాటికంటే ఈ ఒప్పుకోలు ఎక్కువ ప్రత్యేకమైనదా? ఇది యిరుసువంటిదని మనకు తెలుసు. మొదటిగా, యిది ప్రభువు ప్రశ్నకు నేరైన జవాబు. రెండవది, పేతురు ఈ ఒప్పుకోలును ఎందుకు చేయగలిగాడంటే, ప్రభువైన యేసుయొక్క పరలోకపు తండ్రివలన బయలుపరచబడినందుననే (మత్తయి 16:17). ప్రభువైన యేసుకు గుర్తింపు ఈ ఒప్పుకోలులో అంతర్గతమైయుంది.

ఈ ఒప్పుకోలులో గుప్తమైయున్న సంపూర్ణ సందేశాన్ని పేతురు సహితము ఎరిగియుండలేదని ఊహించడానికి మనకు కొన్ని కారణాలున్నాయి. ఈ ఒప్పుకోలు జరిగిన కొద్ది సేపటికే ఆయన మరణాన్ని గూర్చిన ప్రభువుయొక్క ఉపదేశాన్ని గూర్చి అతడు ఆయనను గద్దింపసాగి, ఆయనచే కఠినంగా ఖండించబడ్డాడు (మత్తయి 16:21–23). దైవ ప్రేరేపణచేత పేతురు చేసిన ప్రతిపాదనల ప్రాముఖ్యతను తానే సంపూర్ణంగా గ్రహించలేదనడం ప్రశ్నయేకాదని మనకు తెలుసు (అపొ. 2:39; 10:28–34). ఉల్లాస సమయాల్లో పేతురు తొందరపడి మాట్లాడతాడని మనకు తెలుసు (మత్తయి

17:4, 5; మార్కు 9:5, 6; లూకా 9:33). తన యజమానునికి దీర్ఘమైన నమ్మకత్వాన్ని కనుపరచే సమయంలో సహితం, యిబ్బందిలో నిలువగల హృదయపూర్వకమైన ఒప్పుదలతో పేతురు పలుకలేదు (మత్తయి 26:33-35, 69-75). అందునుబట్టి, యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అనే నిజమైన, అభినందించగల ఒప్పుకోలు యొక్క సంపూర్ణ ప్రాముఖ్యతను పేతురు గ్రహింపలేకపోయి ఉండవచ్చు.

ఆయన మరణము, సమాధి, పునరుత్థానాలు జరిగిపోయేవరకు ఆయన ఇమ్మానుయేలు అని మానవ పెదవులు ప్రకటించలేదంటే ఒకవేళ ఆశ్చర్యపడనవసరం లేకపోవచ్చు. సందేహవాదిచేతనే – భూమిని కంపింపజేసే ఈ సత్యాన్ని పలికించడం ఎంత శ్లేషార్థంగా ఉంది! తోమా ప్రభువైన యేసుయొక్క శక్తిని చూచాడు. అసమానమైన ఆయన ఉపదేశాలను అతడు అనుభవించాడు. ఇబ్బందిలో ఉన్న వారిపట్ల ఆయనకున్న నిండైన కనికరాన్ని అతడు చూచాడు. "నేనున్నాను" అని ప్రభువు తానే పలికిన మాటలను వినియుండవచ్చు కూడా (యోహాను 8:58).

పునరుత్థానుడైన ప్రభువు యెదుట నిలిచినప్పుడు తోమా మనస్సులో యివన్నీ గిర్రున తిరిగి యుండవచ్చు. అతడు చూచిన దానిని ప్రతిపాదనలోనో, బోధలోనో, లేక తన ఆలోచన కొరకు ప్రతిపాదింపబడిన సత్యంలోనో రూపొందింపబడలేదు. యేసు దేహంలో సిలువ గురుతులను అతడు చూచాడు. తాను పునరుత్థానంవైపు చూస్తున్న సంగతి అతనికి తెలుసు – దేవునికి తప్ప మరణంమీద శక్తి ఎవనికిని లేదన్న సంగతి అతడెరుగు. గనుక, "తోమా ఆయనతో – నా ప్రభువా, నా **దేవా** అనెను!" (యోహాను 20:28; ఒత్తి పలకడం నాది).

చివరికి దేవుడు, ఆత్మసంబంధమైన తండ్రి, దీనిని తేటపరచాడు. నజరేయుడగు యేసు ఆయనకు ఆత్మసంబంధమైన కుమారుడు – శరీరంలో దేవుడు!

సూచనలు

[1]ఆదికాండం 12:1-3; 13:14-17; 14:13; 15:1-6, 13-16; 17:1-4 చూడు. [2]John Peter Lange, "సమూయేలు" *Commentary on the Holy Scriptures: Critical Doctrinal and Homiletical*, trans. and ed. Philip Schaff (Grand Rapids, Mich.: Zondervan, n.d.), 475. [3]"అంటే, అతి తేటైన నిర్మాణంలో, మృతులలోనుండి నాకు పునరుత్థానం కలుగుతుంది, మరణానికి నా మీద ఏలాటి అధికారము ఉండదు" (Adam Clarke, *The Holy Bible With a Commentary and Critical Notes*, vol. 3, కీర్తనలు [Nashville: Abingdon, n.d.], 377). [4]*She'ol* అనేది "మృతుల లోకం" (Merrill F. Unger and William White, Jr., eds., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), s.v. "మరణం." [5]అపొ. 3:17-23. Cf. Robert Jamieson, A. R. Fausset, and David Brown, *Commentary Critical and Explanatory on the Whole Bible*, vol. 2 (Grand Rapids, Mich.: Zondervan, n.d.), 176-77. [6]మెస్సీయాను గూర్చిన రిఫరెన్సులు ఉన్న అనేక అధ్యాయాలను మేము ప్రస్తావించలేదు. అటు తరువాత పఠనానికి ఇక్కడ కొన్ని మాత్రమే పేర్కొనబడ్డాయి: కీర్తన. 2;16; 22; 110; యెషయా 2; 7; 9; 40; 53; యిర్మీయా 23; మలాకీ 3; 4. [7]రాజులను నియమించేటప్పుడు అభిషేకించే విధానం యొక్క ప్రాముఖ్యత కన్పిస్తుంది. ఉదాహరణకు సమూయేలు తైలపు కొమ్మును తీసికొని, సౌలు తలమీద పోసి, అతని ముద్దుపెట్టుకొని, "యెహోవా నిన్ను

అభిషేకించి తన స్వాస్థ్యముమీద అధిపతిగా నియమించి యున్నాడు" అని చెప్పాడు (1 సమూ. 10:1). ఈ విధంగా, దేవుని "అభిషిక్తుని" గూర్చి మనం చదివేటప్పుడు, దేవుడు ఏర్పరచుకొన్న వానిని గూర్చి మనం చదువుతాం. [8]లూకా 1:26–37 సంపూర్ణ సందర్భం కొరకు చదువు. [9]1 రాజులు 17:22–24; 2 రాజులు 4:32–36; యిర్మీయా 29:10. లూకా 7:16ను గూర్చి H. Leo Boles, *A Commentary on the Gospel of Luke* (Nashville: Gospel Advocate Publishing Co., 1940; reprint, 1959), 151 కూడా చూడు. "వారు వెంటనే ఏలీయా మరియు ఎలీషాను జ్ఞాపకము చేసికొని, వారివంటి ఒక గొప్ప ప్రవక్త 'మన మధ్య' లేచెననియు, ప్రవక్త ద్వారా దేవుడు వారికి మరల దర్శన మనుగ్రహించెననియు" చెప్పుకొనినట్లు బోల్స్ తెలిపాడు.